# self నెత్తిన పాలు

★ చిట్టి చిట్టి మిరియాలు ★

ఇంద్రాణి పాలపర్తి



**సీరియల్:** self నెత్తిన పాలు (చిట్టి చిట్టి మిరియాలు)

**రచన:** ఇంద్రాణి పాలపర్తి

ప్రచురణ: కినిగె పత్రిక http://patrika.kinige.com

కాలం: డిసెంబరు 2014

శాశ్వత లింకు : http://patrika.kinige.com/?p=4580

©Author.

**What can you do with this document?**

Read it!
Store this PDF on your device.
Share the link with your friends
Share this PDF with your friends via personal communication (e.g. email)
Take printouts for personal use

**What is not allowed by Owner of this document?**
Editing the document. No page to be removed or added.
Distributing to public (instead kindly share the link to Kinige given above)

# self నెత్తిన పాలు

పాప పొద్దున్నే రాగాలు తీయడం ప్రారంభించింది.

నాతో ఆడుకోవడానికి friends ఎవరూ లేరూ.. అంటూ ఏడవడం మెదలెట్టింది.

కొత్త ఊరికి వచ్చేసారు వాళ్ళు.

పాప స్నేహితులంతా పాత ఊళ్ళో ఉండిపోయారు.

కొత్త స్నేహితులింకా దొరకలేదు.

ఎప్పుడూ ఎవరొస్తార్రా ఆడుకోవడానికి?

నువ్వే ఆడుకోవాలి నీ బొమ్మలతో!

అంది అమ్మ.

నీతో నువ్వే.

నీ self తో.

సరేనా? అంది.

self అంతే ఏంతి?

అడిగింది పాప విస్మయంగా.

self అంటే నీలాగే ఉంటుంది.

నీలోనే ఉంటుంది.

ఎవరున్నా లేకున్నా

నీకు తోడుగా ఉంటుంది.

ఎప్పుడూ happy గా ఉండాలని

ఆడుకోవాలని

చెబుతుంది.

జ్ఞాన బోధ చేసింది అమ్మ.

self అంతే నాలోపల ఉంతుందా?

అడిగింది పాప.

అవును.

నీలోపలే ఉంటుంది.

సరే గాని,

పాలు తాగు ముందు.

పాలు తెచ్చిచ్చింది అమ్మ.

బుగ్గల నిండా

పాలు తీసుకుని

గుటక మింగి,

అమ్మా, ఇప్పుడు పాలు నా పొత్తలో వెళ్లాయి కదా!

అవి self తల మీద పడతాయా?

పొట్ట వంక చూపిస్తూ

అడిగింది పాప.

★

For Latest Telugu Books - Visit now:
Kinige.com